విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 22, మార్చి 2023

యంత్ర సేవా కేంద్రాలను సద్వినియోగపర్చుకోవాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : వైయస్సార్ యంత్ర సేవా కేంద్రాలను రైతులు సద్వినియోగపర్చుకోవాలని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని బి. ఉప్పులూరు ఆర్‌బికె పరిధిలో హనుమంత గుండం గ్రామం బాలాజీ రైతు మిత్ర గ్రూపుకు వైయస్సార్ యంత్ర సేవా పథకం కింద సబ్సిడీపై ట్రాక్టర్, ఇతర యంత్రవ్యవసాయ పరికరాలను డిసిసిబి మేనేజర్‌తో కలిసి ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ప్రతి ఆర్ బి కే కి ఒక కస్టమ్ హైరింగ్ సెంటర్ ను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. యంత్ర సేవా పథకం ద్వారా రైతు గ్రూపులకు40% సబ్సిడీపై యంత్రాలను అందిస్తామని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆయన కోరారు. ఏఈఓ నాగరాజు రైతుమిత్ర గ్రూపులో ఎస్ రామిరెడ్డి, కె.వి కొండారెడ్డి, సుబ్బరాయుడు, సుధాకర్, విహెచ్ఎ స్నేహలత, ఎంపీఈవో సునియా బేగం తదితరులు పాల్గొన్నారు.

ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బనగానపల్లి : తెలుగు సంవత్సరాది ఉగాది వండగ సందర్భంగా నియోజవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో బిసి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు వారి కొత్త సంవత్సరంలో పాడిపంటలు సమృద్ధిగా పండి సుఖ సంతోషాలతో ఆయురోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

నేటి నుంచి చౌడేశ్వరి దేవి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - బనగానపల్లి : మండలం పరిధిలో నందవరం గ్రామంలో వెలిసిన చౌడేశ్వరి దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలు 22 నుండి 28 తేదీ వరకు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో రామానుజన్ తెలిపారు. 22న బుధవారం గణపతి పూజ, అంకురార్పణ, పంచాంగ శ్రవణము, పన్నేరపు బండ్లు తిప్పుట, 23న గురువారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం జరుగును అనంతరం అమ్మవార్ల గ్రామోత్సవం జరుగును రాత్రి 10గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగును. 24శుక్రవారం అమ్మవారి రాయబార మహోత్సవం 25న శనివారం బాణాసంచా దప్పు వాయిద్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా చౌడేశ్వరి దేవి జ్యోతి మహోత్సవం జరుగును 26న ఆదివారం అమ్మవారి రథోత్సవం(రథోత్సవం పోవడం) రైతు సంబరాలు రాష్ట్రస్థాయి వృషభ రాజముల బల ప్రదర్శన 27న అమ్మవారి రథోత్సవం (రథోత్సవం రావడం) 28 మంగళవారం వసంతోత్సవం జరుగుతున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని పేర్కొన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐ సుబ్బరాయుడు, ఎస్సైలు రామానుజన్ రెడ్డి, రామి రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

టిడిపి ఎమ్మెల్యేలపై దాడికి నిరసన

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : అసెంబ్లీ సమావేశాలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు డోల బాల వీరాంజనేయులు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి లపై వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే ల దాడికి శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేణు, అబ్దుల్లాపురం భాష, సతీష్, వంగాల శివరామరెడ్డి, రామ్మూర్తి,పస్పీల్ మున్నా, తదితరులు పాల్గొన్నారు.

వాయిదా పడ్డ వేలంపాటలు

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి మేజర్ పంచాయతీ కార్యాలయ పరిధిలోని పలు వేలం పాటలు వాయిదా పడ్డాయి. చాగలమర్రి పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఈవో సుదర్శన్రావు ఆధ్వర్యంలో మంగళవారం వేలం పాటలను ప్రారంభించారు. పాటాదారులు కొందరే పాల్గొన్నారు. పంచాయతీ పరిధిలో ఉన్న కోటగడ్డ వీధిలోని రెండు గదులు ఒకటి నెలకు రూ. 2600లు, రెండోది రూ.3600లకు వేలం పాట జరిగింది. మిగిలిన సంతమార్కెట్, దినబండ్ల మార్కెట్, కబేళా తదితర వేలం పాటలకు పాటాదారులు పెద్దగా ఆసక్తిగా ముందుకురాకపోవడంతో వాయిదా పడ్డాయి. మరో తేదీని నిర్ణయించి. వాయిదాపడ్డ వాటికి తిరిగి వేలంపాటలు నిర్వస్తామని ఈవో తెలియజేశారు.

ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా : జిల్లావ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఉపాధి హామీ కూలీలకు వేతనాలు విడుదల చేయకపోవడం వల్ల ఉపాధి కూలీలు ఆర్థిక ఇబ్బందులతో ఉన్నారని, పనిచేసిన బిల్లులు కూడా ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం చెందడం దుర్మార్గమైన చర్యని తక్షణమే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సీపీఐ జిల్లా నాయకులు ఎం. రమేష్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని మండ్లేం, తంగడంచ గ్రామా ల్లో ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏపిఓ గౌరీబాయ్‌తో వారు మాట్లాడారు.వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు తక్షణమే పెండింగ్ వేతనాలు ఇవ్వాలన్నారు. అనేక ప్రాంతాల్లో 100 రూపాయల కంటే ఎక్కువగా కూలి పడడం లేదని తక్షణమే 250రూపాయలు కనీస వేతనం వేయాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా రోజు రోజుకి ఎండ తీవ్రత పెరిగిపోతుందని అనేక మంది కూడా వడదెబ్బ బారిన పడే పరిస్థితిలు ఉన్నాయని ప్రభుత్వం తక్షణమే పని ప్రదేశంలో నీడటెంటు,మజ్జిగ, త్రాగునీరు అందించి టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి కూలీల విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వహించడం తగదని పని ప్రదేశంలో వారికి ఏదైనా జరిగితే ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని వారు కోరారు. నాయకులు విక్రమ్, రాజు, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత, కనీస వేతనాలకై 28న ఛలో ఢిల్లీ

విశాలాంధ్ర - వెలుగోడు : దేశవ్యాప్తంగా స్కీం కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అమలు చేయాలని ఈనెల 28వ తేదీన "ఛలో ఢిల్లీ" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం వెలుగోడు మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుబంధంగా ఉన్న స్కీం కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అమలు చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని వారి శ్రమతో ప్రచార ఆర్భాటాలు చేసుకుంటూ మహిళా కార్మికుల హక్కులను కాలురాస్తున్నారని వారన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అన్ని రాష్ట్రాలలో వీరికి గ్రాడ్యుటిని అమలు చేసి సోషల్ సెక్యూరిటీ ఇవ్వాలన్నారు. తక్షణమే కనీస వేతనం 24000 ఇవ్వాలని కోరారు.స్కీమ్ కార్మికులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు.స్కీం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుబ్బమ్మ, ప్రమీలమ్మ,రఫీ, మద్దిలేటి, షబానా తదితరులు పాల్గొన్నారు.

మారుతి నగర్‌ను అభివృద్ధి చేయడమే ధ్యేయం

విశాలాంధ్ర - నందికొట్కూరు : మారుతి నగర్ అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని కౌన్సిలర్ లాలూ మోహన్ రవిశంకర్ వరప్రసాద్ అన్నారు. పట్టణంలోని మారుతీనగర్ కాలనీలో మంగళవారం వార్డు సభ కౌన్సిలర్ లాలూ మోహన్ రవిశంకర్ వరప్రసాద్ సచివాలయ సిబ్బంది వార్డు అడ్మిన్ రాహుల్, వెల్ఫేర్ అసిస్టెంట్ న్యామతుల్లా, అంగన్ వాడి సూపర్వైజర్ అనురాధ, ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ వార్డులో డ్రైనేజి కాలువలు, సీసీ రహదారులు, ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అంతే కాకుండా ఎన్నికల ముందు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు, రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి లు మాదిగలు మారుతీ నగర్ కాలనీలో 200 కుటుంబాలు నివాసం వుంటున్నారని వారికి కేటాయించిన ఏ బి ఎం చర్చి స్థలంలో ఒక మహిళ ఆక్రమణ చేసిందని మాకు స్థలం చర్చికి ఇప్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పి ఇప్పటి వరకు రెండేళ్ళుగా పట్టించుకోకుండా ఉన్నారని మాకు చర్చికి స్థలం కేటాయించాలని కోరారు. వార్డు మహిళలు పద్మమ్మ, గ్రేసమ్మలు మాట్లాడుతూ చర్చి కోసం 200కుటుంబాలు మాదిగలు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఏ అధికారి పట్టించుకోవడం లేదని, చర్చి స్థలంలో ఒక మహిళ ఆక్రమించుకొని తను ఒక్కరే ఉంటే ఆమెకే ఎందుకు అధికారులు మద్దతిస్తున్నారని మాకు చర్చి స్థలాన్ని కేటాయించి అందరికి న్యాయం చేయాలని కోరారు. కౌన్సిలర్ లాలూ మోహన్ రవిశంకర్ వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు దాదాపు రూ. 1.50 కోట్ల పనులు సీసీ రహదారులు, డ్రైనేజి కాలువల పనులు చేశామన్నారు. మరి కొన్ని పనులను త్వరలో పూర్తి చేయిస్తున్నామన్నారు.అన్ని వార్డుల్లో పనులు పూర్తి చేస్తామన్నారు. శాశ్వతంగా తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు అలగనూరు రిజర్వాయర్ నుండి పైపులైన్ పనులు చేపడుతున్నారని తెలిపారు. చర్చి స్థలం విషయంలో మాదిగలకు న్యాయం చేసేలా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, దాసి సుధాకర్ రెడ్డి దృష్టికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరం చేస్తానన్నరు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు కెవి రమణ, యేసన్న, రాజినాల రవి,జాలంగారి నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహార రాగి జావా పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లాలోని 1369 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న 1,52,638 పాఠశాల విద్యార్థులకు జగనన్న గోరుముద్దలో భాగంగా 150 ఎంఎల్ రాగి జావా అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తెలిపారు. మంగళవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న గోరుముద్దలో భాగంగా మరో పౌష్టికాహారం రాగి జావా అందించే బృహత్తర కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ తో పాటు నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, డీఈవో అనురాధ విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమాన్ని లైవ్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం జగనన్న గోరుముద్దలో భాగంగా వారంలో మూడు రోజులపాటు 150 ఎంఎల్ రాగి జావా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. గతంలో కంటే ప్రస్తుతం మధ్యాహ్న భోజన పథకంలో మెను మార్పులు తీసుకొచ్చి రోజుకో మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారంతో కూడిన ఆహార పదార్థాలు అందిస్తున్నామన్నారు. ఐరన్, కాల్షియం లాంటి పోషకాలు అందించి విద్యార్థుల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు బెల్లంతో కూడిన రాగిజావను అందించే మంచి కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 3రోజులు గోరుముద్దలో బలవర్థకమైన చిక్కీని పిల్లలకు ఇస్తున్నార న్నారు. వీటితో పాటు పిల్లలకు విద్యాకానుక, బైలింగువల్ టెక్స్ట్‌బుక్స్, 8వ తరగతి పిల్లలకు బైజూస్ ట్యాబులు పంపిణీ చేశామన్నారు.

విద్యార్థులు వీటన్ని టిని సద్వినియోగం చేసుకొని, బాగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు నంద్యాల పార్లమెంట్ సభ్యులు, మున్సిపల్ చైర్ పర్సన్, డిఈఓలు విద్యార్థులకు రాగి జావా పంపిణీ చేశారు.

రంగాపురంలో బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర - రుద్రవరం : మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో ఈనెల 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. 23వ తేదీన వృషభ రాజుల బండలాగుడు పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలలో గెలుపొందిన వృషభలకు రూ 30, 20 ,15, 10, 5, వేల రూపాయల బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే 24వ తేదీన కేటగిరి కొత్త ఎద్దుల విభాగంలో గెలుపొందిన వృషబాలకు రూ 40, 30 ,20, 10, 5, నగదు బహుమతులు అందజేస్తామన్నారు. అలాగే రాతి గుండు పందెము, బైకు స్లో పందెం, ఇసుక పందెం, ట్రాక్టర్ రివర్స్ పందెములను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి నగదు బహుమతులను అందజేయడం జరుగుతుందని అన్నారు. పోలేరమ్మ తిరుణాల సందర్భంగా గ్రామంలో పలు సాంస్కృతి కార్యక్రమాలు, అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

సిరి ధాన్యాల పంట ఉత్పత్తులను ప్రోత్సహించండి

విశాలాంధ్ర - నంద్యాల : సిరి ధాన్యాల పంటలను పండించేందుకు రైతులను ప్రోత్సహించాలని జాయింట్ కలెక్టర్ నిశాంతి.టి. పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వైఎస్ఆర్ సెంటినరీ హాలు ప్రాంగణంలో అంతర్జాతీయ చిరు ధాన్యాల మహోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని డిఆర్డిఏ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్ర, ఐసిడిఎస్ తదితర శాఖల సహకారంతో ఏర్పాటు చేసిన సిరిధాన్యాల స్టాళ్లను ఆమె సందర్శించారు.డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి ఆమె వెంట ఉన్నారు.

5న సత్రం నూతన గదులు ప్రారంభం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండల పరిధిలోని లక్ష్మీనరసింహస్వామి వెలిసిన దిగువ అహోబిలంలోని శ్రీకృష్ణదేవరాయ కాపు, బలిజ, తెలగ, ఒంటరి అన్న సత్రం లో సకల సౌకర్యాలతో నూతనంగా నిర్మించిన గదులను ప్రారంభిస్తున్నట్లు అన్న సత్రం కమిటీ సభ్యులు తెలిపారు. ఈ గదులను ఈనెల 25వ తేదీన సత్రం అధ్యక్షులు శెట్టి విజయకుమార్, గౌరవ సలహాదారుడు గోగిశెట్టి నరసింహారావు, ఉపాధ్యక్షులు గూడూరు సంజీవ రాయుడు తదితరుల ఆధ్వర్యంలో ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి బలిజ, కాపు, తెలగ, ఒంటరి కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. మధ్యాహ్నం భోజన కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా అన్న సత్రం కమిటీ సభ్యులు కోరారు. సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు గూడూరు సంజీవ రాయుడు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి మేజర్ పంచాయతీ పరిధిలో పని చేస్తే పారిశుధ్య కార్మికులకు తెదేపా నంద్యాల పార్లమెంట్ బీసీసెల్ స్పోక్ పర్సన్, సమరత సేవా ఫౌండేషన్ నంద్యాల జిల్లా సహకన్వీనర్ సల్లా నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో దుస్తులను పంపిణీ చేశారు. పట్టణంలోని పాత పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం 40 మంది పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శోభకృత్ నామ సంవత్సరం తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా కార్మికులకు దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తినరసింహులు, తెదేపా నాయకులు చోటు, కసినేని ఓబులేసు, నాగార్జున, ఓబులేసు, బాబు, అబ్దుల్లా, నరేంద్ర, మోహన్ పాల్గొన్నారు.

మండలానికి పాలిటెక్నిక్ కళాశాల మంజూరు

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : బేతంచెర్ల మండలానికి పాలిటెక్నిక్ కళాశాల మంజూరు కావడంతో వైసిపి నేతలు సంబరాల్లో మునిగి తేలారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3పాలిటెక్నిక్ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం,అందులో బేతంచెర్ల పాలిటెక్నిక్ కళాశాలకు రూ.36 కోట్ల నిధులతో మంజూరు చేయడం శుభపరిణామమని ఎంపీపీ బుగ్గన నాగ భూషణం రెడ్డి, నగర పంచాయితీ చైర్మన్ సి.హెచ్. చలం రెడ్డి,సీనియర్ నాయకుడు బాబుల్ రెడ్డి లు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన చొరవతో మండలంలోని గోరుమానుకొండ ప్రాంతంలో విద్యాహబ్గా నెలకొల్పేందుకు చర్యలు చేపట్టారని,ప్రస్తుతం మంజూరైన పాలిటెక్నిక్ కళాశాల వచ్చే విద్యా సంవత్సరం నుంచే 3 కోర్సులతో తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపుతూ, పాత బస్టాండ్ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కోడె వేంకటేశ్వర్లు, వడ్డే వెంకటేశ్వర్లు,గుమ్మ గాళ్ల రాజు,మురళీ కృష్ణ,యాకోబు,సత్యం, డక్కి శేఖర్, మధు,కృష్ణ మూర్తి,నిరంజన్, కిరణ్, హరి,తదితరులు పాల్గొన్నారు.

గౌతమ్ స్కూల్లో ముందస్తు ఉగాది వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని గౌతమ్ మోడల్ హైస్కూల్లో మంగళవారం ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలల నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ భాష ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా అమిర్ భాష మాట్లాడుతూ సాంప్రదాయాలను, సంస్కృతిని గుర్తు చేస్తూ తెలుగు సంవత్సరాది (ఉగాది పండుగ) జరుపుకుంటున్నామన్నారు. తెలుగువారికి తొలి పండగ ఉగాది పండగ అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ విక్టర్ బాబు, ప్రిన్సిపల్ ప్రశాంతి, అరుణోదయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమామ్ హుస్సేన్, పీరారెడ్డి పాల్గొన్నారు.

ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - బనగానపల్లి : బనగానపల్లి పట్టణంలో 22 కోట్ల రూపాయలతో 50 పడకల నుంచి 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాడు వైద్య సిబ్బంది, అధికారులు,కాంట్రాక్టర్లతో కలిసి పనులు పరిశీలించారు. ఏరియా ఆసుపత్రి ప్రారంభమైతే 23మంది డాక్టర్స్ అందుబాటులోకి వస్తారని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి నుంచి జిఎం టాకీస్ వరకు జరుగుతున్న రోడ్డు వెడల్పు నిర్మాణ పనులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పరిశీలించారు. కాటసాని తిరుపాలరెడ్డి, సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, అత్తార్ జాహిద్ హుస్సేన్, డాక్టర్ శిరీష, సుజాత, ఎంపీడీవో శివరామయ్య ,ఇంజనీర్ నరసింహారెడ్డి, ఆసుపత్రి కాంట్రాక్టర్ మహేశ్వర్ రెడ్డి, పంచాయతీరాజ్ డిఈ నాగ శ్రీనివాసులు,రోడ్లు భవనాల శాఖ డీఈ సునీల్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి,గౌండ కంబగిరి, జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, బుధవారం 22, మార్చి 2023

పాఠశాల ఆవరణంలో అపరిశుభ్రత పై సబ్‌కలెక్టర్ ఆగ్రహం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : పాఠశాల ఆవరణంలో అపరిశుభ్రతంగా ఉన్నందున ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. మొదట తరగతి గదిలోకి వెళ్లి ఉపాధ్యా యుల బోధన తీరును పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ వారి నైపుణ్యతను గమనించారు. నాడు నేడు ద్వారా నిర్మిస్తు న్న పాఠశాల నిర్మాణ పురోగతిని పరిశీలించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు నిర్మించిన బాత్రూంలను మరియు పాఠశాల పరిసరాల్లో మల విసర్జన చూసి అసహనం గురై అధికారులపై ఆగ్రహం వ్యక్తపరి చారు. మీ ఇంటి పరిసరాల్లో ఇలానే ఉంచు కుంటారా అని అధికారులని సబ్ కలెక్టర్ నిలదీశారు. పాఠశాల అంటే విద్యార్థులను ఉత్తమ పౌరులు గా తీర్చిదిద్దే దేవాలయం లాంటిది అన్నారు. అలాంటి పాఠశాల పై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ గ్రామంలోని గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టిక, మూమెంట్ రిజిస్టర్, పలు రికార్డులను తనిఖీ చేశారు. ఫీవర్ సర్వే, వాలంటీర్ మీటింగ్స్ వాటి యొక్క వివరాల గురించి కూడా ఆరా తీశారు. మండల స్థాయి అధికారులు కూడా సచివాల యాలు, పాఠశాలను క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రౌండ్ లెవెల్ లో ఏదైనా లోపాలు ఉంటే వాటిని సరిచేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు. తహసిల్దార్ జయన్న, ఎంపీడీవో బంగారమ్మ, ఎంఈఓ ఆంజనేయులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : సీపీఐ పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని తగిన గుణపాఠం చెబుతామని సీపీఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి సర్దాజ్ పటేల్ హెచ్చరించారు. మంగళ వారం మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలోని బస్టాండ్ ఆవరణంలో సీపీఐ శాఖ కార్యదర్శి సర్దాజ్ పటేల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ పై కల్లుకుంట గ్రామానికి చెందిన రమేష్ చేస్తున్న ఆరోపణలను వారు ఖండించారు. గతంలో సర్వేనెంబర్ 175/బి, 174/1 లక్ష్మన్న, రమేష్ అనే వ్యక్తుల మధ్య వివాదాలు ఉన్నాయని, సీపీఐని ఆశ్రయించగా ఆ సమస్యపైన తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తే అధికారులు ఆ భూమిపైన వివాదాలు ఉన్నాయని అప్పట్లో ఆర్డీఓ తాహశీల్దార్ కు ఫోన్ చేసి రెడ్ మార్కులో పెట్టించారన్నారు. రమేష్ అనే వ్యక్తి లక్ష్మన్న 13 ఎకరాలు ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టాలు పొందారని, ఆ పట్టాలను రద్దు చేసి భూమిలేని నిరుపేదలకే దక్కాలని రమేష్ చెప్పడంతో పార్టీ జోక్యం చేసుకొని పోరాటం చేయడం జరిగిందన్నారు. ఇంతలోనే లక్ష్మన్న రమేష్ తో డబ్బులు ఇస్తా అని ఒప్పందం కుదుర్చుకొని సమస్యను పరిష్కరించాలని తాహశీల్దార్ కార్యాలయానికి వెళ్లగా రెవెన్యూ సిబ్బంది ఆ భూమి కోర్టులో ఉందని చెప్పడంతో ఏం చేయాలో తెలియక రమేష్ అనే వ్యక్తి సిపిఐ నేతపైన డబ్బులు ఇచ్చానని అసత్య ఆరోపణలు చెయ్యడం మొదలు పెట్టాడని ఆరోపించారు. ఇది కేవలం భూ పోరాటాన్ని ఆపడానికే నాటకాలు ఆడుతున్నారని, ప్రభుత్వ భూమి పేదలకు చెందే వరకు ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా వెనక్కి తగ్గేదే లేదని, అవసరమైతే తమ ప్రాణాలను అడ్డు పెట్టైనా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి జాఫర్ పటేల్, డోలు హనుమంతు,, బిఎంకేయు మండల కార్యదర్శి కుమ్మరి చంద్ర, నాయకులు నాగేష్, గోపాల్, సీనియర్ నాయకులు హనుమంతు పాల్గొన్నారు.

ఉద్యోగులకు పని ఒత్తిడి తగ్గించాలి

విశాలాంధ్ర - పత్తికొండ : ఉద్యోగులకు పని ఒత్తిడి తగ్గించాలని ఏపీ జేఏసీ రెవెన్యూ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం ఏపీ జేఏసీ అమరావతి పిలుపుమేరకు రెవెన్యూ అసోసియేషన్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు పత్తికొండ ఆర్డీఓ మోహన్‌దాస కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగు కు ఆఫీస్ పని వేళలు ఉదయం 10 గంటలనుండి 5 గంటల వరకు మాత్రమే ఉండాలన్నారు. ఐదు గంటల తర్వాత సెలవు దినాలలో ఆఫీస్ పని పెట్టకూడదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర సందర్భంగా ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ, తుగ్గలి మండలాల తహసీల్దార్లు విష్ణు ప్రసాద్, రవి, ఎన్జీవోస్ నాయకులు సాయి బాబా, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

కేశవరెడ్డిలో ఉగాది సంబరాలు

విశాలాంధ్ర - కర్నూలు : హిందువులకు అతి శ్రేష్ఠమైన ఉగాది పండగను పురస్కరించుకొని ముందస్తుగా నగరంలోని వెంకటరమణ కాలనీలోని కేశవరెడ్డి పాఠశాల ప్రైమరీ బ్లాకులోఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రైమరీ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో చిన్నారులు తెలుగుదనం ఉట్టిపడేలా పట్టు వస్త్రాలు ధరించి, పంచాంగ శ్రవణం చెప్పే విధానం, షడ్రుచులతో చేసిన ఉగాది పచ్చడి, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయనడంలో అతిశయోక్తి లేదు. ఈ సందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు యన్.కేశవ రెడ్డి మాట్లాడు తూ ఈ ఏడాది శోభకృత్ నామ సంవత్సరంలోకి మనమందరం అడుగు పెడుతున్న సందర్భంగా ప్రజలందరికీ శుభాలు చేకూరాలని కోరారు. ప్రతి ఒక్కరికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలో పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు.

దాడి చేసిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - గూడూరు : తెలుగుదేశం పార్టీ దళిత ఎమ్మెల్యే బాలా ఆంజనేయులు తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి పై అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేలు దాడి చేయడం చాలాదుర్మార్గమని దాడిని తీవ్రంగా ఖండిస్తూ గూడూరు పోలీస్ స్టేషన్లోఎస్సై నరేంద్ర టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యేలపై దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చరణ్‌కుమార్, బతుకన్న, వై.నాగరాజు, రేవుల గోవిందు నాయుడు, కిషోర్ వర్మ, కింద నారాయణ చంటి మల్లన్న పాల్గొన్నారు.

లక్ష్య సాధనతో చదవాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : విద్యార్థులు లక్ష్య సాధనతో చదివి మంచి రాంక్యులు సాధించాలని ఏపీ ఎస్ ఎస్ ఏపీసీ డాక్టర్ కే.వేణుగోపాల్ అన్నారు. మంగళవారం బనవాసిలోని బాలికల గురుకుల పాఠశాలలో పదవతరగతి విధ్యార్థులతో మాట్లాడారు. రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధిం చాలని పిలుపు ఇచ్చారు. లక్ష్య సాధనతో చదవాలనీ పాఠశాలకు ఉన్న గొప్ప చరిత్రను తిరగరాయలని ఉద్బోదించారు. ప్రిన్సిపాల్ సాజిదాబేగం, ప్లానింగ్ కోఆర్డినేటర్ మారుతి, జీసీడిఓ సునీత తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ గుడి నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - చిప్పగిరి : గ్రామాలలో గ్రామ దేవతల ఆలయాలు అభివృద్ధి చెందినప్పుడు గ్రామాల అభివృద్ధి చెందుతాయని నగదు విరాళ దాత బంటనహాల్ అల్లా బకాష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నివసించే ప్రజలు ఆయురారోగ్యాలతో పాటు సుఖ సంతోషాలతో ఉండాలంటే గ్రామాలలోని దేవాలయాలను చక్కగా నిర్మించుకోవాలని అప్పుడే గ్రామాలు పచ్చదనంతో సస్యశ్యామలంగా ఉంటాయన్నారు. ఎల్లమ్మ అవ్వ దేవాలయం నిర్మాణం కొరకు రూ.లక్ష విరాళంగా గుడి నిర్మాణ నిర్వాహకులకు నగదు రూపంలో అందజేయడం జరిగినది అన్నారు. మన సంపాదన లో ఎవరికి తోచిన వారు సహాయం చేస్తే అలాంటి వారి కుటుంబాలన్నీ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉంటారన్నారు.

నారాయణ పాఠశాలలో ఉగాది సంబరాలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : శోబాకృత్ నామ సంవత్సరాన్ని పురస్కారించుకుని స్థానిక మాధవ నగర్ లోని నారాయణ పాఠశాలలో మంగళవారం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏజీఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు జరిగిన సంబరాలకు ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉగాది పండగతోనే భారతీయులంతా పండగలను ప్రారంభించడం ఆనవాయితీ అన్నారు. ఉగాది పండగను కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో సహా దక్షిణ భారతదేశం లోని అనేక ప్రాంతాలలో కుటుంబ సభ్యులు జరుపుకుంట ారన్నారు. ఉగాది రోజు ముఖ్యమైన వంటకం షడ్రచుల సమ్మేళనంగా చేసే ఉగాది పచ్చడి అని, ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి, అనుభవానికి ప్రతీక అన్నారు. చిన్నారులు తయారు చేసిన ఉగాది పచ్చడిని అందరికీ అందజేశారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులు సహా పంక్తి బోజనాలు చేశారు. వైస్ ప్రిన్సిపాల్ మహేశ్వరి, ముంతాజ్ బేగం, రాధ పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ డాక్టర్ పై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుందలో ఆర్ఎంపీ డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు మంగళవారం డిమాండ్ చేశారు. డాక్టర్ కేవలం రోగులకు ప్రథమ చికిత్స చేయాల్సి ఉన్నప్పటికీ మహిళా కాన్పులు చేస్తున్నాడని అలాగే క్యాన్సర్ ఎయిడ్స్ తదితర వాటికి పసురుమందులు ఇస్తున్నాడని ఆరోపించారు. సొంతంగా మూల వ్యాధి ఆపరేషన్లు చేస్తున్నాడని ఇలాంటివి చేయడానికి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి అనుమతి ఇచ్చారా అని ప్రజలు ప్రశ్నించారు. ఆర్ఎంపి వైద్యుడు ఆడింది ఆటగా పాడిందే పాటగా ఉన్నదని వాపోయారు. ఎలాంటి అనుమతి లేకుండా సెలైన్ బాటిల్ ఎక్కిస్తున్నాడని ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తాం ని ప్రజలు అధికారులను ప్రశ్నించారు. నాటు వైద్యంతో రోగులతో చలగాటమాడుతున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సంబంధిత అధికారులు ఆర్ఎంపీ డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (SCCH-12) AT BANGALORE

M.V.C. NO.4115/2022

BETWEEN: Petitioner Ranjitha H J

AND:Respondents Poul Nithish Reddy & Another

NEWS PAPER DRAFT

1. Poul Nithish Reddy S/o Poul Gopal Reddy #1-14, Karimaddula, Kurnool, Gadivemula, Kurnool-518513

WHEREAS, the petitioner has instituted a petition for a motor accident claim of Rs. 15,00,000/- against the 1st respondent (Poul Nithish Reddy, Owner of two wheeler bearing Reg. No AP 39 BZ 0221) for the accident dated 17.05.2022 at about 09.00 AM in Magadi Main Road, near Kottigepalya Bus stop, Bangalore that you are hereby summoned to appear before this Hon'ble Court (SCCH-12) in person or by a Pleader/s on15/4/23 At 11 a.m. to answer the same, failing which the petition will be disposed ex-parte and determined in your absence.

Given under my hand and seal of this Court, 15th day of March 2023, at Bangalore.

BY ORDER OF THE COURT

Sd/- Assistant Registrar

Court of Small Causes Court, Bangalore

Advocate for Petitioner

Harish Kumar BG

No 2048/20-2, 1st Main, 10th cross, Vijayanagar Club Road,Vijaynagar, Bangalore-40.

అగ్రసేని ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పత్తికొండ : కర్నూల్ నగరంలోని అగ్రసేని ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులు ఎం.సాలు రంగడు డిమాండ్ చేశారు. మంగళవారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో తహసిల్దార్ విష్ణు ప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రసేని ఆసుపత్రిలో రోగులకు సరైన వైద్య సేవలు అందించకుండా, రోగులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు న్యూస్ కవరేజ్ కోసం వెళితే ఆసుపత్రి యాజమాన్యం మీడియా ప్రతినిధుల పట్ల దురుసుగా ప్రవర్తించి, దాడి చేసేందుకు ప్రయత్నించడాన్ని తప్పు పట్టారు. జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే అగ్రసేని ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఓబులేసు, అధ్యక్షులు రంగన్న, సలహాదారులునాగరాజు,నాయకులు వక్కిరప్ప, హనుమంతు, గోవర్ధన్, పవన్, ఈశ్వర్, షఫీ, తాజుద్దీన్, రంగన్న, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : కర్నూలు లోని అగ్రసేనీ ప్రవేట్ ఆసుపత్రి యాజమాన్యంపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మిగ నూరు తాలూకా ఏపిడబ్ల్యూయుజే ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మంగళ వారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి డిప్యూటీ తహ శీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎమ్మిగనూరు తాలూకా ఏపిడబ్ల్యూయుజే అధ్యక్షులు బీ.శ్రీనివాస నాయుడు,పట్టణ అధ్యక్షులు జీబి పరమే శ్వర,జిల్లా ఉపాధ్యక్షులు జాలవాడి భాష, సహాయ కార్యదర్శి నూర్ అహమ్మద్, తాలూకా కార్యదర్శి చిన్నాకుల నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ వి.రామకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.ఈరన్న, పట్టణ అధ్యక్షులు ఉస్మాన్, తాలూకా ఉపాధ్యక్షులు శివ, తాలూకా కోశాధికారి అశోక్,పట్టణ ట్రెజరర్ రవి,పట్టణ సహాయ కార్యదర్శి తిరుమల వెంకటేష్, ఉపాధ్యక్షులుఆవుల శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు ఎల్లయ్య, నాగభూషనం, బనవాసి ఈరన్న,రాజు,రంగన్న,ఏనుగుబాలరాజు,రవి పాల్గొన్నారు.

పెద్దకడబూరు : కర్నూలు నగరంలోని అగ్రసేని ఆసుపత్రి సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని మంగళవారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో పెద్దకడ బూరులోని స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట విలేకరులు ధర్నా నిర్వహిం చారు. ఏపీయూడబ్ల్యూజే తాలూకా ఉపాధ్యక్షులు పుల్లయ్య, సహాయ కార్యదర్శి ఈరన్న, మండల ఉపాధ్యక్షులు మల్లికార్జున మాట్లాడుతూ కర్నూలు నగరంలోని అగ్రసేని ఆసుపత్రి వద్ద రోగుల బంధువులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసు కొని విలేకరులు వార్త కవర్ చేయడానికి వెళితే ఆసుపత్రి సిబ్బంది విలేకరులతో దురుసుగా ప్రవర్తించడమే కాకుండా దాడికి పూనుకోవడం హేయమైన చర్య అని విమర్శించారు. తక్షణమే అగ్రసేని ఆసుపత్రి సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఏపీయూడబ్ల్యూజే నాయకులు నారాయణ, లింగమూర్తి,రాజు,ఈరన్న పాల్గొన్నారు.

కోసిగి : అగ్రసేని ఆస్పత్రి గుర్తింపు రద్దు చేసి, యాజమాన్యం పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని స్థానిక తాహసీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం నిరసన తెలుపుతూ ఆర్ఐ శ్రీరాములకు వినతిపత్రం అందజేశారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి బి. హనుమేష్, తాలూకా ఉపాధ్యక్షులు శ్రీరాములు, మండల ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, గౌరవ అధ్యక్షులు గడ్డం ఈరన్న లు మాట్లాడుతూ కర్నూలు అగ్రసెని ఆసుపత్రిలో రోగుల బంధువులు ఆస్పత్రి ముందు ధర్నా చేస్తున్న సంఘటనను అక్కడ ఉన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారు కవర్ చేయడానికి వెళితే మీడియా ప్రతినిధులపై అగ్రసేని ఆసుపత్రి యాజమాన్యం దాడి చేయడం పద్ధతి కాదన్నారు.

కొలిచేవారికి కొంగు బంగారం చౌడేశ్వరి దేవి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మండలంలోని అలసందగుత్తి గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఐదు రోజుల పాటు ఉగాది ఉత్సాహాలు జరుపుకో వడం గత దశాబ్దాల నుంచి ఆనవాయితీగా నేటి వరకు కొనసాగుతూనే ఉంది. అలసంద గుత్తి గ్రామ సృష్టికర్తలుగా శ్రీ చౌడేశ్వరి దేవి, శ్రీసోమేశ్వర స్వామి నామకరణంతో గ్రామము అవతరించిందని పూర్వీకులు చెబుతా వస్తున్న విశేషం. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయాలకు విద్యుత్ కాంతులతో అలంకరించారు.తెలుగు దినోత్సవ క్యాలెండర్ ఉగాది అమావాస్య రోజున రంగుల పండుగ (హెూలీ)కుల,మతాలకు,వర్గ భేదాల కు అతీతంగా రంగులు చల్లుకుంటూ కలిసికట్టుగా ఐకమత్యంతో నిర్వహించు కోవడం ఆనవాయితీగా కొనసాగుతుంది. అలసంద గుత్తి గ్రామానికి చెందిన ప్రజలు సుదూర ప్రాంతాల్లో స్థిరపడిన, వలసలు వెళ్లిన ఉగాది ఉత్సవాలు నిర్వ హించేందుకు తప్పకుండా గ్రామం చేరుకోవడం,ఆడపడుచులు పుట్టిళ్లకు చేరుకొని నూతన దుస్తులతో వేడుక జరుపుకోవడం పలువురి నాకట్టుకుంటుంది. గురు వారం రోజు సాయంకాలం ఆరు గంటల నుంచి సర్కార్ పోతు కుంభం మొదలు కొని గ్రామంలో ఉన్న కుంభాలను వరుస సంఖ్యలో డప్పు, వాయిద్యాలతో సేకరించి రాత్రి గం,,12లు దాటిన తర్వాత శ్రీ చౌడేశ్వరి దేవికి కుంభాల్లో ఉన్న నైవేద్యాన్ని సమర్పించి దేవాలయం చుట్టూ పోలి చల్లి పొట్టేళ్లను,మేకపోతులను, గేదె పోతులను బలి ఇవ్వడం జరుగుతుంది. బలి చేసిన తర్వాత దేవాలయ ఆవరణంలో ఎవరు కూడా బసచేయకుండా గ్రామ పెద్దలు ప్రత్యేక చర్యలు తీసుకుంటారు.బలి ఇచ్చిన రక్తాన్ని రాక్షసులు సేవిస్తాయని గ్రామస్తుల నమ్మకము. శుక్రవారం రోజు వేకువ జామున గం,,4లకు సోమేశ్వర స్వామి రథోత్సవం మీదుగా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్దకు చేరుకొని అక్కడ గ్రామస్తులు ప్రత్యేక పూజలు అందజేస్తారు. అనంతరం గ్రామంలో పురవీధుల గుండా సోమే శ్వర స్వామిని రథోత్సవం మీద వెళ్లి చౌడేశ్వరి, సోమేశ్వర స్వామి దేవాలయానికి చేరుకుని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన మిట్ట మధ్యాహ్నం గ్రామ నడిబొడ్డున వెలిసిన శ్రీసుంకులమ్మ దేవి,గ్రామ అంచున వెలసిన లక్ష్మమ్మ దేవి లకు కుంభోత్సవాన్ని నిర్వహించి పొట్టేళ్లను,మేకపోతులను,గేదె దూడలను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకోవడం బంధువులందరికీ విందులు చేయడం గొప్ప ఆనవాయితీ తరతరాల నుంచి కొనసాగుతా వస్తుంది. కుంభోత్స వం నిర్వహించేందుకు అలసంద గుత్తి గ్రామ ప్రజలే కాకుండా కర్ణాటక ప్రాంతం బళ్ళారి, ఎమ్మిగ నూరు మండలం వివిధ గ్రామాల నుంచి గ్రామ చుట్టుపక్కల ఉన్న బసరకోడు, సలకల కొండ,ఉప్పగనుర్ పలు గ్రామాలు ప్రజలు వందల సంఖ్యలో కుంభోత్సవ వేడుక లు నిర్వహించడం జరుగుతుంది. ఉగాది ఉత్సవాల కోసం ఆలయ కమిటీ ధర్మకర్త ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాలూక ఎస్ఐ గోపాల్ రెడ్డి పటిష్టమైన బందోబస్తు మధ్య గురువారం రోజు కుంబోత్సవాన్ని నిర్వహిస్తారు. ఎవరైనా అసం ఘటిత కార్యకర్తలకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

సర్పంచులు తిరుగుబాటుకు సిద్ధం అవ్వాలి

విశాలాంధ్ర - చిప్పగిరి : గ్రామాల అభివృద్ధికై గ్రామ సర్పంచులు నిధుల కొరకు తిరుగుబాటుకు సిద్ధం కావాలని చిప్పగిరి సర్పంచుల సంఘం అధ్యక్షులు కుందన గుర్తి సర్పంచ్ కొండా పురుషోత్తం అన్నారు. మంగళవారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీ లకు సరిపడ నిధులు ఇవ్వకపోవడం వల్లే గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేక పోతున్నాయని వచ్చిన నిధుల ను పక్కకు తరలించడం వల్లే గ్రామాల్లో అభివృద్ధి జరగడం లేదన్నారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని జాతిపిత మహాత్మా గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం కోసం ఎన్నో ఆశయాలతో గ్రామ సర్పంచులుగా గెలిచి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేద్దామంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇవ్వలేకపోతుంద న్నారు. అందరూ ఒకే తాటిపై నిలబడి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొని వచ్చి మన హక్కులను మనము సాధించుకునేం దుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

కొనుగోలుదారులతో కిటకిటలాడిన దుకాణాలు

విశాలాంధ్ర - హొళగుంద : మండల కేంద్రమైన హొళగుందలో మంగళవారం దుకాణాలు పూలు తదితర అంగళ్లు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. దేశ ప్రజలకు ఉగాది పర్వదినం పండుగ ఎంతో పవిత్రమై నందున పండుగల కోసం కొనుగోలుదారులు ఇత్యవసర సరుకులు బట్టలు, పువ్వులు తదితర సామాగ్రిలు కొనుగోలు చేయడానికి అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. ఉగాది రోజున సాయంత్రం ఆయా దేవాలయాలు జరిగే పంచాంగ శ్రవణం కోసం ఆలయనిర్వాహకులు అన్ని ఏర్పాట్లను నిర్వహించారు. ప్రజలు ఉగాది పండుగ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని గ్రామ సర్పంచ్ చలవాది రంగమ్మ గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, వైకాపా మండల కన్వీనర్ షఫీ ఉల్లా ,ఎంపీపీ నూర్జహాన్ తనయుడు, ఈసా శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా బొమ్మ గుండనహళ్లిలో రాములమ్మ దేవి హెబ్బటం సవరమ్మ దేవి వంద వాగాలిలో దుర్గాదేవి పెద్ద గోనెహాలు సుంకులమ్మ దేవి రథోత్సవాలు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

కేజీబీవీలో ప్రవేశాలకు ధరఖాస్తు ఆహ్వానం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులోని కస్తూరి బా గాంధీ గురుకుల విద్యాలయంలో 6వ తరగతికి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ అయినట్లు కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికా రిణి చైతన్య స్రవంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేజీబీవీలో 6వ తరగతిలోను, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి 40 సీట్లు చొప్పున, 8వ తరగతిలో 3 సీట్లు,9వ తరగతిలో 4సీట్లకు ధరఖాస్తు చేసుకో వాలని కోరారు. అనాథ పిల్లలు, బడిబయట పిల్లలు, పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బిపిఎల్ బాలికలు మాత్రమే ధరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అన్నారు. 27నుంచి ఏప్రిల్ 20వ తేదీ వరకు, వెబ్సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు విద్యాలయం ప్రత్యేక అధికారిణి గానీ, జీసీడీఓ 9000204936 నెంబరును సంప్రదించాలని కోరారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : కర్నూల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్మార్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి కె.రంగడు మంగళవారం విధులను బహిష్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవానిపురం న్యాయవాది తన కుమార్తెతో కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్ళగా న్యాయవాది ఇచ్చిన కంప్లైంటు తీసుకుపోవడంతో న్యాయవాదికి సీఐకి, మధ్య గర్షన ఏర్పడి న్యాయవాది పైన కేసు నమోదు చేశారు. న్యాయవాది పైన కేసు నమోదు చేసిన వెంటనే ఎఫ్ఐఆర్‌ను తొలగించాలని తర్వాత న్యాయవాది కుటుంబానికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయవాదికే రక్షణ లేకపోతే ప్రజలకు పోలీస్‌స్టేషన్లో ఏం న్యాయం జరుగు తుందని ప్రశ్నించారు. వెంటనే అక్రమ కేసును ఎత్తివేయాలని న్యాయవాది కుటుంబానికి రక్షణ కల్పించి ఇలాంటి సంఘటన మరలా జరగకుండా రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు విధులను బహిష్కరిస్తూ నిరసనగా తెలిపారు.

ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - హొళగుంద : ఎస్సీ వర్గీకరణం కోరుతూ ఈనెల 27, 28న జరిగే ఢిల్లీ చలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పకీరప్ప విజ్ఞప్తి చేశారు. గెస్ట్‌హౌస్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎంఎస్ పిఎంఈఎఫ్ ఆధ్వర్యంలో చలో 27 28 కార్యక్రమాన్ని జరుగుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణాన్ని అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో చేపడతామంటూ బిజెపిలోని కేంద్ర ప్రభుత్వం ఆమీనిచ్చి విస్మరించిందని ఆరోపించారు. దళితులకు ఇచ్చిన మాట నెరవేర్చని నమ్మకద్రోహ బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ మూడోన బిజెపి పార్టీ కార్యాలయ ముట్టడి ఏప్రిల్ 4న అమరావతి రాజధాని ముట్టడి కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్‌తో పాటు 56 ఉప కులాల కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ నాయకులు బజారి,తాయప్ప, మంగన్న, వెంకటేష్, సిద్ధప్ప, శేషగిరి నాగేంద్ర, యెహెూనా, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగి జావ పంపిణీ

విశాలాంధ్ర - సి బెళగల్ : మండల కేంద్రమైన సిబెళగల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంపీపీ బొంతల మునెప్ప ఎంపీడీవో ఏసీ రాముడు తో కలిసి విద్యార్థులకు రాగిజావను పంపిణీ చేశారు. ఎంపీపీ వెంట ఎంపీడీవో ఏసీ రాముడు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆస్పరి : రాగిజావతో ఆరోగ్యం పరంగా అనేక ప్రయోజనాలు ఉన్నాయని, జగనన్న గోరుముద్ద-రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ కట్టెల గోవర్ధన్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాప్రతి నిధులు ఉపాధ్యాయులతో కలిసి రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారం భించి, విద్యార్థులకు రాగిజావ అందించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ గోవర్ధన్, ప్రధానోపాధ్యాయురాలు సుజాత, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆనంద్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

విశాలాంధ్ర - ఆస్పరి : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 4న హైదరాబాద్, విజయవాడ నగరాల ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సంజన్న మాదిగ తెలిపారు. మంగళవారం స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఏప్రిల్ 4న హైదరాబాద్, విజయవాడ నగరాల ముట్టడి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం దశలవారీగా ఉద్యమాలకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్లో బిల్లు పెడతామన్న ప్రధాని మోదీ మాదిగ జాతికి ఇచ్చిన మాట తప్పాడని ఆరోపించారు. ఎనిమిది ఏళ్లుగా బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై మాదిగ లను మోసం చేస్తూ వస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణకు బిల్లు ప్రవేశపెట్టకపోతే భాజపాతో తాడోపేడో తేల్చుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎమ్మార్పీ ఎస్, దళిత సంఘాల నాయకులు బొజ్జప్ప, మల్లికార్జున, ఈరన్న, శ్రీనివాసులు, మునిస్వామి, కుమార్, మల్లేష్, గోపాల్, శివ తదితరులు పాల్గొన్నారు.